క్లుప్తంగా

విద్యార్థులకు నగదు అందజేత



కృష్ణా: మక్తల్ మండలం కర్నెల్‌లో గతనెల 30న జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో కున్సి బాలికలు పాల్గొని రెండోస్థానం సాధించినట్లు పీఈటీ సౌమ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా గ్రామీణస్థాయిలో బాలికలు ఉత్తమమైన నైపుణ్యంతో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో రెండో బహుమతిని పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రూ. 30వేల నగదుతోపాటూ ట్రోఫి అందుకున్నట్లు తెలిపారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ



కృష్ణా(మాగనూర్): మండలంలోని ఉజ్జెల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఆదర్శయువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.15వేల విలువ గల ప్రొజెక్టర్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు ఈ ప్రొజెక్టర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయిబాబు, సర్పంచ్ లక్ష్మమ్మ, విద్యాకమిటీ చైర్మన్ నర్సింగప్ప, ఆదర్శయూత్ అధ్యక్షుడు రాజు, సభ్యులు సామ్యూల్, మాజీ సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మక్తల్: రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీ హరి అన్నారు. మంగళవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, రవికుమార్, ఓబులేష, సురేందర్, శ్యామ్, నరేష్, గణేష్‌కుమార్, గోవర్దన్, మల్లేష్, ఫయాజ్, రవి పాల్గొన్నారు.

డీవైఎస్ఓ వెంకటేష్ శెట్టికి సన్మానం

మక్తల్: జిల్లా డీవైఎస్ఓగా వెంకటేష్‌శెట్టి ఎన్నికపై ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి శాలువాతో మంగళవారం ఆయన నివాసంలో సన్మానం చేశారు. మాగనూర్ మండల కేంద్రంలో పీఈటీగా పనిచేస్తున్న వెంకటేష్‌శెట్టికి డీవైఎస్ఓగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ గోపాలం, తాన్‌సింగ్, రూప, మీనాకుమారి, విష్ణువర్ధన్, అంబ్రేష్, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



ధన్వాడ: మండలంలోని మందిపల్లితండా సర్పంచ్ మాదవివెంకటేష్ నాయక్ వారి మద్దతుదారులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సర్పంచ్ మాదవివెంకటేష్‌లను కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని భూత్పూర్ గ్రామానికి చెందిన 30మంది బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువా వేసి ఆహ్వానించారు.

కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎన్నిక

మరికల్: కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా మరికల్‌కు చెందిన హరీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వీరన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనతోపాటు ఎస్సీ సెల్ కన్వీనర్‌గా చెన్నయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన బాధ్యతలను వమ్ము చేయకుండా తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వసతులు లేక అవస్థలు

- రోడ్డు పైనే విక్రయాలు
- వానకు తడుస్తు వ్యాపారం
- పట్టించుకుని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులు
- మార్కెట్ నిర్మించాలంటున్న స్థానికులు



వర్షంలో నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్

దామరగిద్ద: మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే తైబజార్‌కు ప్రత్యేక మార్కెట్ వసతి లేక చిరువ్యాపారులు అవస్థలు పడుతున్నారు. గతంలో ఇరుకురోడ్డు ఉండగా సంజీవరాయ చౌరస్తాలో ప్రధాన రహదారి చెట్లకింద రోడ్డుకు ఇరు వైపుల చెట్ల కింద నిర్వహించేవారు. వాహన రాకపోకలు ఇబ్బందులు తలెత్తేవి. కాగా గతఏడాది క్రితం నుంచి వాహన రాకపోకలకు ఇబ్బందులను తొలగించి ప్రధాన రహదారి మీద నుంచి ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట రోడ్డుపై నగరేశ్వర ఆలయం వరకు ఇరుకు రోడ్డుపై రోడ్డుకు ఇరువైపుల సంతబజార్ నిర్వహిస్తున్నారు. కాగా ఎలాంటి మార్కెట్ సదుపాయం లేకపోవడంతో వేసవి కాలం ఎండలో.. వాన కాలం వర్షానికి తడుస్తు చిరువ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలుదారులు సైతం మార్కెట్‌లో స్థల భావంతో ఒకరికొకరు తాకుతు తిరిగే పరిస్థితి నెలకింది. వర్షం నుంచి తడవకుండా గొడుగులు, ప్లాస్టిక్ కాగితాలు, రెయిన్ కోర్టులు, ధరించి వ్యాపారం చేసుకుంటున్నారు. ప్రతి వ్యాపారి రూ. 30 చెల్లిస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీకి లక్షల రూపాయలు వేలంపాట ద్వారా ఆదాయం సమకూరుతుంది. సరైన మార్కెట్ సదుపాయం కల్పించకపోవడం ప్రత్యేక స్థలాన్ని కేటాయించకపోవడంతో ఇటు వ్యాపారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.

ఎలాంటి సదుపాయం లేదు..



ప్రతి మంగళవారం కూరగాయలు అమ్మేందుకు కాన్‌కుర్తి నుంచి వస్తుంటాను, రోజుకు 30రూపాయలు మార్కెట్ ఫీజు కట్టించుకుంటారు. ఎలాంటి సదుపాయం లేక వానకు తడుస్తు కూరగాయలు అమ్ముకుంటాం. ఇరుకు రోడ్డుపై సంతబజార్ పెట్టడంతో అమ్మేందుకు ఇబ్బదులు పడుతున్నాం.

– కాశమ్మ, కూరగాయల వ్యాపారి

మార్కెట్ ఏర్పాటు చేయాలి..



దామరగిద్దలో గత పది ఏళ్లుగా కూరగాయల వ్యాపారం చేస్తున్న ఎలాంటి సదుపాయం లేదు. వాన కాలం వర్షానికి తడుస్తు వ్యాపారం చేసుకుంటున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రత్యేక మార్కెట్ సదుపాయం కల్పించాలని కోరుతున్నాం.

– గోవింద్, కూరగాయల వ్యాపారి, దామరగిద్ద

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



పనులను ప్రారంభిస్తున్నఎమ్మెల్యే చిట్టెం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాద్వార్, గుర్లపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. కాట్రిమ్‌పల్లిలో రూ. 11లక్షలతో అంగన్‌వాడీ భవనం రూ. 8.50 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఎమ్మెల్యే చేతులమీదుగా భవనాలను ప్రారంభించి మాట్లాడారు.. నియోజకవర్గంలో దాదాపు 44శివారు గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఆ ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గంలోని ఆరు గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేశామని, దాదాపు ఎనిమిదివందల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కుల వృత్తులకు ప్రతి ఒక్కరికీ రూ. లక్ష రూపాయాలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి నియోజకవర్గానికి మూడువేల ఇళ్ల మంజూరు చేస్తుందన్నారు. సొంత జాగా ఉన్న అర్హులకు ఇళ్ల మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకుని సంక్షేమ పథకాలనుఏర్పాటుచేసి పేదలను ఆదుకుంటుందన్నారు. నియోజకవర్గానికి అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో పావని, మాజీ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, ఏఈ లక్ష్మినారాయణ, సర్పంచ్‌లు లక్ష్మమ్మ, పస్పుల సర్పంచ్‌దత్తు, కళావతి, ఎంపీటీసీ సుజాత, దాసర్‌దొడ్డి ఎంపీటీసీ తిమ్మప్ప, మహిపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటప్ప, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఊట్కూర్: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో ఆయన విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. జగదీశ్వర్‌రెడ్డి, అరవింద్ కుమార్, ఉప సర్పంచ్ ఇబాదుర్ రహిమాన్, సీఐ రాంలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సమీఉల్లా, తరుణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

మక్తల్: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేపడుతున్న సమ్మె మంగళవారంతో 13రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు భారీగా ర్యాలీతో అక్కడికి చేరుకుని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్న చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 19 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రతకల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 60 ప్రకారం వేతనం పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇఫ్ట్యూ అధ్యక్షుడు కిరణ్, వెంకటేష్, భగవంతు, గోవింద్‌రాజు, సుకాంత్, భాస్కర్, అజయ్, ఆంజనేయులు, నర్సింహ, నారాయయణ, శ్రీనివాసులు, నర్సింహ, నరేష్, సాయన్న, నర్సప్ప, సాయిరెడ్డి, లక్ష్మి, అంజప్ప, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి పాముకాటు



మక్తల్: మండలంలోని వేర్వేరు గ్రామాల్లో నలుగురికి పాము కాటు వేయడంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వివరాలిలా.. వడ్వాట్ గ్రామానికి చెందిన రాజు, గార్లపల్లి వెంకటేష్, మంతన్‌గోడ్ శివరాజు, మాద్వార్‌కు చెందిన రాము మంగళవారం తమ వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకుంటుండగా పాములు కాటేశాయి. దీంతో బాధితులను మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వారందరి పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ నవీన్‌రెడ్డి తెలిపారు.

సమస్యలపై సంతకాల సేకరణ



సంతకాల సేకరణలో తపస్ నాయకులు

నారాయణపేట: పాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తపస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్ష, కార్యదర్శులు విశ్వనాథ్‌రెడ్డి, నర్సింహులు ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులను కలిసి సమస్యలపై అవగాహన కల్పిస్తూ ఉద్యమ జాగరణ చేపడుతున్నారు. లక్ష్మణ్, శంకర్‌నాయక్, కుర్మయ్య, నర్మద, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నర్వ: రాష్ట్రంలో చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం ఉపాధ్యాయ సంఘం పోరాటం చేస్తుందని జిల్లా నాయకులు నాగరాజు అన్నారు. మంగళవారం తపస్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేయాలని మద్దతు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ నెల18 నుంచి 22 వరకు సంతకాల సేకరకణ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు వెంకటేష్, రాజు, ఉపాధ్యాయులు తిరుపతయ్య, లక్ష్మీ, సుకాంతి, తదితరులున్నారు.

ఊట్కూరు: ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఊట్కూరు, బిజ్వార్, పులిమామిడి తదితర పాఠశాలలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో సరిపడా ఉపాధ్యాలు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్, వెంకటస్వాములు, వెంకటేష్, జయలక్ష్మీ, జయశ్రీ, రమాదేవి పాల్గొన్నారు.

ధన్వాడ: ఉపాధ్యాయ, విద్యారంగసమస్యల పరిష్కారంకోసం మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాలలో సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సురేష్, శేఖర్, విశ్వనాథ్ మాట్లాడుతూ.. సమస్యల సాధనకు ఉపాధ్యాయులందరూ ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇందులో కనకప్ప, మాణిక్యప్ప పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రతి మంగళవారం అగ్రిలీగల్ ఎయిడ్‌క్లినిక్ కార్యక్రమం ఉంటుందని ప్యారా లీగల్ వలంటీర్ కృష్ణయ్యగౌడ్ తెలిపారు. రైతులు న్యాయపరమైన సందేహాలు తీర్చుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, శేఖర్, శంకర్, భాస్కర్ అప్పి తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ధన్వాడ: మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో బుధవారం కల్యాణ లక్ష్మి, శాదిముభారక్ చెక్కులను ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ నాగలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరైన ప్రతి ఒక్కరూ ఉదయం 11గంటల వరకు కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న కమిషనర్ మహ్మద్‌ఖాజా

అమరచింత: మహిళా సంఘాల సభ్యులు పొదుపులో ముందుండి ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్‌ఖాజా కోరారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మెప్మా కోఆర్డినేటర్ యువరాజ్, బ్యాంక్ మేనేజర్‌తో కలిసి మహిళ సంఘాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈమేరకు మెప్మా ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పొదుపుపై మహిళలు మెలగాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలను పొందుతున్న మహిళా సంఘాల సభ్యులు ప్రతి నెల క్రమం తప్పకుండా వాయిదాలను చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా బ్యాంకు రుణాలు తీసుకొని, చెల్లించలేని మహిళలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాయిదా చెల్లించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

పొదుపు సంఘాల మహిళలకు రుణాలను ఇప్పించడం, వారి నుండి బ్యాంకుకు కిస్తుల రూపంలో చెల్లించేలా అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆర్పీలపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈమేరకు విధుల్లో బ్యాంకు రుణాల రికవరీలో నిర్లక్ష్యం వహించిన ఆర్పీకి షోకాజ్ నోటీసులు అందించారు.

చర్యలు తీసుకుంటాం

మృతి చెందిన వ్యక్తుల సమాచారం ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులు ప్రతి నెల ఆసరా పింఛన్ డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కొత్తకండాలో ఒక వ్యక్తి మృతి చెంది ఏళ్లు గడుస్తున్నా ఆవ్యక్తి పింఛన్ డబ్బులను ప్రతి నెల వాడుకున్న కుటుంబ సభ్యులకు నోటీసులు అందించామన్నారు. తీసుకున్న డబ్బులను సకాలంలో తిరిగి చెల్లించకుంటే పోలీసు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో సైతం ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, వీటిపై తమ సిబ్బందితో వివరాలను సేకరిస్తున్నామన్నారు.

బీటీరోడ్డు మరమ్మతు చేపట్టాలి

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ నుంచి పులిమామిడి వరకు బీటీరోడ్డు మరమ్మతులు చేపట్టాలని మంగళవారం విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ మహేష్‌గౌడ్ కోరారు. బిజ్వార్ సమీపంలో గతసంవత్సరం వర్షాలకు బీటీరోడ్డు దెబ్బతిన్నదని ఆరోపించారు. పులిమామిడి సమీపంలో కల్వర్టుకు మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు



ఘనంగా గజలమ్మ ఉత్సవాలు



ఉరేగింపుగా ఆలయానికి వస్తున్న భక్తులు

ధన్వాడ: గజలమ్మ అవ్వజాతర ఉత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం బావినుంచి జల్దిబిందెతో గ్రామస్తులు ఉరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకించి ప్రత్యేక అలంకణచేసి పూజలు చేశారు. సాయంత్రం గ్రామస్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించి నైవేద్యాలను పెట్టి మొక్కులను తీర్చుకున్నారు.

జాతర ఉత్సవాలో ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులు వారిని సన్మానించారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి



దీక్షలో మాట్లాడుతున్న సుదర్శన్

మరికల్: చిత్తనూర్ వద్ద నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ రద్దుకు కలిసిరాని నేతలకు ఓట్లతో బుద్ధి చెప్పాలని పాలమూరు అధ్యాయన వేదిక జిల్లా కన్వీనర్ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండలంలోని కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన దీక్ష 18వరోజు ఆయన ప్రారంభించి మాట్లాడారు.. 54గ్రామాల ప్రజలకు ఇథనాల్ కంపెనీ నుంచి ముప్పు ఉందని, కంపెనీ నిర్మించడంతో రైతుల పంటలు దెబ్బలు తింటాయని అన్నారు. ఇక్కడ కంపెనీ ప్రారంభమైతే భవిష్యత్‌లో చుట్టు పక్కల గ్రామాలు ఖాళీచేయక తప్పదన్నారు. కార్యక్రమంలో వెంకటన్న, కుర్మన్న, రామచంద్రయ్య, నరేందర్, మధు, రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరసన

దామరగిద్ద: మండలంలోని రైతువేదికలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బాపన్‌పల్లి రైతువేదికలో బుధవారం చేపట్టనున్న రైతు నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి హాజరు కానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆశన్న, తిప్పన్న, సర్పంచ్ సత్యమ్మ, ఎంపీటీసీ లక్ష్మి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

పెరిగిన కంది సాగు

- మొత్తం సాగు విస్తీర్ణం 39888ఎకరాలు
- 11500 ఎకరాల్లో కంది సాగు
- 7900 ఎకరాల్లో పత్తి సాగు
- వరిసాగు 1050 ఎకరాలు
- జొన్న 200 ఎకరాల్లో
- పెసర 150 ఎకరాల్లో సాగు



పత్తి సాగు పొలం

దామరగిద్ద: వానాకాలం పంటలసాగులో మండలంలో వ్యవసాయ క్లష్టర్‌ల పరిధిలోని 30గ్రామ పంచాయతీలలో దాదాపు 39వేల ఎకరాల్లో పంటల సాగు చేశారు. ఈ ఏడాది జిల్లాలో అత్యధికంగా పత్తి సాగుచేయగా మండలంలో కంది పంటను అధికంగా సాగుచేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. గతేడాది పత్తిసాగు చేసి ఆశించిన ధరలు లేకపోగా గిట్టుబాటు కాలేదని కొందరు రైతుల పంతిసాగుకు బదులుగా కంది పంటను సాగు చేసుకున్నారు. మరి కొంతమంది రైతులు పత్తి సాగు చేశారు. పప్పుదినుసు పంటల్లో ప్రధానమైన కంది పంట వైపు రైతులు మొగ్గుచూపారు. దీంతో మండలంలో అత్యధికంగా కందిపంట 11,500 ఎకారాలకుపైగా సాగుచేశారు. వర్షాలు ఆలస్యంగా రావడంతో ఇప్పటికి పత్తి, కంది తదితర పంటలు సరిగ్గా మొలకెత్తక పోగా రిసోయింగ్ చేస్తున్నారు.



కంది సాగు పొలం

మండలంలో పంటల సాగు ఇలా..

మండలంలోని మొత్తం39888 ఎకరాల సాగు భూమి ఉండగా ఇప్పటివరకు 1050 ఎకరాలకు వరి నర్సరీలు సాగు చేశారు. జొన్న 200 ఎకరాల్లో, కంది అత్యధికంగా 11500 ఎకరాల్లో సాగుచేశారు. ఇక పత్తి 9800ఎకరాలకు పైగా సాగు చేయగా రెండోస్థానంలో ఉంది. పెసర 2వేల ఎకరాల్లో, మినుము 200 ఎకరాల్లో, జొన్న 200ఎకరాల్లో, చిరుధాన్యాలు 35ఎకరాల్లో ఆముదం 40ఎకరాల్లో, కూరగాయ పంటలు 110 ఎకరాల్లో అర్టికల్చర్ పంటలు 350ఎకరాల్లో సాగు చేశారు. ఆయా పంటల సాగుతో అన్ని వ్యవసాయ క్లష్టర్‌ల వారీగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలియజేస్తున్నారు.

అత్యధికంగా కంది సాగు..



మండలంలో ఇప్పటివరకు నమోదుచేసిన వివరాల మేరుకు అత్యధికంగా కంది పంటసాగు చేశారు. కంది తరువాత పత్తి పంట రెండో స్థానంతో ఉంది. వరి సాగు ఇంకా పూర్తి కాలేదు. ప్రస్తుతం నార్లు చల్లుకుంటున్నారు. వర్షాపాతం అధికంగా నమోదు కాకపోవడంతో వరిసాగుపై ఇంకా రైతులు సందిగ్ధంలో ఉన్నారు. వర్షాలు బాగాకురిసి చెరువులు నిండితే సాగు విస్తీర్ణం పెరుగుతుంది.

– అరవింద్, వ్యవసాయ అధికారి, దామరగిద్ద.

మొక్కలను కాపాడాలి

నారాయణపేట టౌన్: పట్టణంలోని యాద్గీర్ రోడ్, దామర్‌గిద్ద రోడ్డు మార్గంలో ఇరువైపులా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ద్వారా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించి, కాపాడాలని ప్రజలకు సూచించారు. దాదాపు 300 పైగా మొక్కలను నాటినట్లు పర్యావరణ ఇంజనీర్ భరత్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీధర్, జవాన్లు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.